

# ముగ్గురి కథ

అబ్బాయి కండక్టరుతో ... ఎలాగైతేనేం నాకు కూర్చోవడానికి చోటు సంపాదించాడు. పెట్టె, ఎయిర్ బాగ్ సర్ది, తినడానికి కావేవి సర్ది, ... దానికి మరొకటి ఎందా నీళ్ళ ... ఇచ్చేంతలో బండి కదిలింది. ఆదరా ... దిగి కిటికీ దగ్గర కొచ్చి 'వెళ్ళగానే ఉత్తరం రాయించమ్మా. జాగ్రత్త. దేనికి, ... అడిగినట్లు చెప్పు' అంటున్న ... చూస్తుంటే నా మనసెం ... పోయింది. కళ్ళు చెమర్చాయి ... మమకారంతో— 'మళ్ళీ ... చూస్తానో వీడిని' అనే భావం ...

పిల్లలు, పిల్లలు అని ... గాని, రెక్కలొచ్చిన పక్షుల్లా ... వదిలి ఎగిరిపోయినట్లే ఎది ..., ప్రయోజకులైన బిడ్డలు ... కుండా, విసిరి వేసినట్లు, ఉద్యోగ ... తలో దిక్కుకీ వెళ్ళిపోతుంటారు ... వెళ్ళి పేరంటాళ్ళకొక్కరక్క ... టారు. ఒక్కోసారి అదీ సంభవం కాదు. కన్న మమకారాన్ని చంపుకోలేక ... భ్రమించి నప్పుడు వెళ్ళి వాళ్ళను చూసి రావడం... ఇదే తల్లీ బిడ్డల మధ్య మిగిలిపోయే అనుబంధమేమో!

అబ్బాయి మంచి నన్ను ... చేస్తూ బండి వేగాన్ని పుంజుకొంది. ఆగ్రా నుంచి హైదరాబాదు వెళుతున్నాను. అక్కడ పెద్దమ్మాయి శ్రీదేవి ఉంది. ఎంతో ప్రయత్నిస్తే గాని ఇల్లు కదలడానికి వీలు కాదు. ... కదిలినప్పుడు వరుసగా పిల్లలందర్నీ చూసి సంతృప్తిగా ఇల్లు చేరుకుంటాను.

ఆ పెట్టె కంగారూయింటలా అన్ని రకాల వ్యక్తులతో నిండి ఉంది. రకరకాల ప్రాంతీయులు, రకరకాల వృత్తులవారు, పలురకాల భాషలు... ఒకరితో ఒకరికి సంబంధం లేకపోయినా, విశ్వమానవ సృష్టిలో అందరూ సమానమే అన్నట్లు, కలిసి ప్రయాణం చేసే ప్రయాణీకులు మేమంతా. ఏదో స్టేషన్ వస్తే వారు దిగి వెళ్ళిపోతే, ఆ స్థానం మరొకరితో భర్తీ అవుతున్నది. పెట్టె అంతా కలయ చూశాను.

బెంగాలీ నడుమ పెద్ద తన పిల్లల్ని కూతుర్ని సముదాయిస్తున్నది తన మాతృ భాషలో.

ముగ్గురు కుర్రాళ్ళు ఎదురు బదురు సీట్లలో కూర్చుని పేకాడుతూ మధ్య మధ్య హిందీలో ఏదో చెప్పుకుని నవ్వు కుంటున్నారు— మధ్య మధ్య అటు పక్కన కూర్చుని ఉన్న ... చూస్తున్నారు ...

అక్కడ కూర్చున్నవారు ముగ్గురు. వారిలో ఒకఅమ్మాయి, ఇద్దరబ్బాయిలు. వాళ్ళు ముగ్గురూ చాలా ఉత్సాహంగా కబుర్లు చెప్పుకుంటున్నారు, ...

మని గమనిస్తున్నారేమోననే ధ్యాస కుండా. మొదట వాళ్ళని చూసి ఏక గర్భ నితులేమో అని భ్రమ పడ్డాను. కాని, ళ్ళ పోలికలు చూసి కాదని నర్ధ న్నాను.దయనీయమైన సంగతేమంటే ళ్ళు ముగ్గురూ పుట్టు అంధులు ని. అది గ్రహించగానే నా మనసు యతో, సానుభూతితో ఆర్ద్రమయింది.

'భగవాన్, కళ్ళు ఉండి బాగా చూడ గిన వాళ్ళే కడుపు నిండా తిండిలేక ధ పడుతున్నప్పుడు, ఈ పుట్టు అంధు ను ఎందుకు సృజించినట్లు? వీళ్ళ ల్ల ఏ ఉపకారంలభిస్తుంది ఈ లోకానికి' నే భావంతో హృదయం బరువెక్కి యింది. ఒకరి సాయం లేకుండా ళ్ళ మనుగడ జరగదు కదా? ప్రత్యేక పార్టుమెంటులో ప్రయాణం చేస్తున్న ళ్ళకి వెనకాల సంరక్షకులు ఎవరో? లో ఒకరు ఉండే ఉంటారు. లేకపోతే అంధులు ముగ్గురు ఎలా ప్రయాణం యగలరు అనిపించి వాళ్ళ సంరక్షకులు రా అన్నట్లు కుతూహలంగా చూశాను ళ్ళ వైపు.

నన్నుఅమితంగా ఆశ్చర్యపరిచినసంగతి- రి సహాయమూ లేకుండానే వాళ్ళు గ్గురూ వాళ్ళ వాళ్ళ పనులు చేసుకోవ ం. వాళ్ళలో ఒకతను లేచి లావెటేకి ళ్ళి వచ్చాడు, చేతి స్పర్శతో తడుము ంటూ. తిరిగి అతను తన స్థానంలోకి గా చేరుకుంటాడా అనుకున్నాను గాని, శ్రమా లేకుండా అతి సునాయాసంగా ను తన వారిని చేరుకున్నందుకు అతన్ని లోపల అభినందించకుండా ఉండలేక యాను. ఆ అమ్మాయికూడా వెళ్ళి హం కడుక్కుని, చెంబుతో నీళ్ళు చ్చుకుంది. మొహానికి పౌడరు అద్దు ంది. తలకు నూనె రాసుకుని తల వ్వుకుంది. జడ చివర రిబ్బన్ వేసు ంది. చీరకుచ్చెళ్ళు సవరించుకుంది. రి వాళ్ళతో నవ్వుతూ తమిళంలో బర్లు చెబుతున్నది. కుతూహల స్థితో అంతా చూస్తూనే ఉన్నాను. వాళ్ళ కబుర్లు, కళ్ళు ఉన్న వాళ్ళకు భిప్రాయాలు కలిగిస్తున్నవి అనడానికి ర్శనం ఉత్తరాది సోదరులే.

అందచందాలను చూడ నోచుకోని ఆ గ్యులు అంతర్నేత్రాలతో సర్వం హిస్తూ తమ చుట్టూ ఓ ప్రపంచాన్ని ష్టించుకుని ఈర్ష్య, అసూయలకు, షలకు అతీతులుగా ఉంటే, కళ్ళు డి సర్వం చూడగల మనిషి వాళ్ళని హ దృష్టితో చూస్తూ కించపరుస్తున్నా ంటే ఏమనుకోవాలి? అల్లరి పెట్టే మనుష్యులు ప్రతి ప్రాంతంలోనూ ంటారేమో.

బండి ఏ స్టేషన్లో ఆగుతున్నదో? ఎన్ని స్టేషన్లు దాటిందో? ఏదీ గమనిం చడం లేదు నేను. నా దృష్టి అంతా ఆ ముగ్గురే ఆక్రమించుకున్నారు. నా ఏకాగ్రతకు భంగమయిం దొక్కసారిగా. తేనెలూరే తీయని తెలుగు మాట చెవిలో పడింది 'కాఫీ తాగుతారా' అని. ఆ చిన్నమాట మధురాతి మధురంగా వినిపించింది. నన్ను ఉలిక్కిపడేలా చేసింది.

గబుక్కున తిరిగి చూశాను. ఆమె తెల్లగా, అందంగా, నాజూగ్గా ఉంది. చెవులకు పెద్ద పెద్ద బెంగాలీ రింగులు, ఎత్తుముడి, మెడలో రెండు పేటల ముత్యాల గొలుసు, ఓ చేతినిండుగా గాజులు, మరో చేతికి వాచి. ఆమె ప్రక్కన అయిదారేళ్ళ పాప బొద్దుగా, ముద్దుగా, తల్లి అందంతో పోటీపడుతున్నదా అన్నట్లుంది. నేను విన్న ఆ మాట ఎటు నుంచి వచ్చిందో నిర్ధారణ చేసుకోకముందే, "కాఫీ వద్దు, మమ్మీ" అంది పాప ముద్దు మాటలతో గుసగుసగా. నా కళ్ళు ఆశ్చర్యంతో విప్పారాయి. నాళ్ళు

## 'శమైతాంగి'

నా వాళ్ళే, నాక్కావలసిన వాళ్ళే అనేంత అభిమానం పొంగి పొరలింది నాలో. నా స్టేషన్ వచ్చేవరకూ ఈ అపరిచితుల మధ్య ఎలా గడపనా అని బాధ పడుతున్న నా మొరని ఆ భగవంతుడు విని ఉంటాడు. అందుకే సంతోషంగా కాలక్షేపం చేయ అన్నట్లు నా మాతృభాషా సోదరిని చూపించాడు. కనిపించని ఆ భగవంతునికి కృతజ్ఞతలు చెప్పుకున్నాను మనసులోనే.

పలకరించనా? ఏమని పలకరించను? "మీరూ తెలుగువారేనా?" అనా లేక "ఏ ఊరు వెళుతున్నారు? ఎక్కడనుంచి వస్తున్నారు?" అని పలకరించనా? ఆలోచనలో పడ్డాను.

పరాయి దేశంలో ఉంటూ మాతృ భాషనే హీనంగా భావించే నా పెద్ద కోడల్లాంటిదైతే మాతృభాషలో పలక



నవరాత్రులలో పూజ లందుకున్న దేవి

ఫొటో—టి. ఎస్. ఆర్. చంద్రన్ (కావలి)

రిస్తే మొహం తిప్పుకుంటుందేమో అయిష్టంగా.

కోడలు మాలతి ఇంట్లో కూడా హిందీ, బెంగాలీ ఉపయోగిస్తుంది గాని చస్తే తెలుగు మాట మాట్లాడదు. అందుకే వాళ్ళ పిల్లలెవరికీ సరిగ్గా తెలుగు రానేరాదు; వాళ్ళతో మాట్లాడ టానికి నాకు చచ్చే చావయ్యేది. వాళ్ళకి తెలుగు రాదు, నాకు హిందీ రాదు. వాళ్ళతో మాట్లాడటం ఓ గండంగా ఉండేది.

బహుశా ఈమె తెలుగులో పలకరిస్తే నామోషీగా భావిస్తుందేమో! మనసులో గుంజాటనే.

ఆమె పాపకు యాపిల్‌పండు కోసి పెడుతూ నా వైపు చూసింది. ఇద్దరి చూపులూ ఎదుర్కొన్నాయి ఓ క్షణం. నేను కళ్ళజోడు తీసి తుడుచుకుని మళ్ళీ పెట్టుకున్నాను. ఈ మధ్య చత్వారం వచ్చి అద్దాలు పెట్టుకోవడం తప్పనిసరి అయింది.

అరవయ్యో పడిలో పడిన నాకు చత్వారం రావడంలో వింతేముంది? కాని, ఈ రోజుల్లో పాతికేళ్ళకే తల పండి, కళ్ళు కనిపించని వాళ్ళు ఎంత మందో? చిన్న కోడలు కల్పనకి తల అప్పుడే నెరిసి పోయింది. దాని కిప్పుడు ఇరవై రెండేళ్ళు. శ్రీదేవికి దగ్గర చూపు ఆనడం లేదని కళ్ళకి అద్దాలు పెట్టుకుంటుంది.

ఆమె చటుక్కున లేచి నా దగ్గరగా వచ్చి నిలిచింది నన్ను మరింత పరీక్షగా చూస్తూ. ఆమె చర్యకు నేను తబ్బి బ్బయ్యాను. కొంప దీసి మతిలేని మనిషి కాదు గదా — దగ్గరగా నిలుచుని అలా చూస్తుందేం? నేను ఏదో ఒకటి అనా లన్నట్లు పెదాలు కదిపాను. అంతలోనే ఆమె అడిగింది: "మీ పేరు... మీ పేరు మృణాళినీదేవి కదూ!"

'అరే. .! నా పేరు ఎలా తెలిసిం దబ్బా. విస్మయంగా చూశాను ఆమె వైపు. ఆమె మొహంలో సంతోషపు రేఖ తొంగి చూస్తున్నది.

"అవును, నా పేరు మృణాళినీదేవే. కాని, నేను ఎలా తెలుసు? మీరు. . ." మాట ముగించకుండా సందిగ్ధంగా ఆగి పోయాను. ఆమె నా అనుమానాన్ని గ్రహించే స్థితిలో లేదు.

"అమ్మయ్య! అవునా, కాదా అను కున్నాను. మీరేనన్న మాట. అబ్బ, ఎన్నాళ్ళకి చూశాను మిమ్మల్ని! అనుకో కుండా ఇలా ట్రెయిన్‌లో కలుసు కోవడం... ఓహ్, నాకు చాలా సంతోషంగా ఉందండీ" అనె నా సరసన కూర్చుంది. నా బుజాలమీద

# మరుభూమిలో మల్లెతీగెలు

నవల

—సి. విజయలక్ష్మి

1974 నవంబరు 13 సంచికలో ప్రారంభం

చేయునేసి ఉత్సాహంతో అంటుంటే 'ఈమె ఎవరా? ఎవర్ని చూసి ఎవరను కుంటున్నదో, పాపం! తను అనుకునే మనిషిని నేను కాకపోతే ఎంత ఆశాభంగం పొందుతుందో' అనే భావంతో సాను భూతిగా చూడసాగాను ఆమె వైపు.

"అరే! అలా చూస్తారేం? నేను అపర్ణను. లక్ష్మి అపర్ణ—నా పేరు గుర్తు రావడం లేదా? మీరు, మేము విజయవాడలో పూర్ణానందంపేటలో ఉండే వాళ్ళం. మా అత్తమ్మగారి పేరు లలితా దేవికదూ. మీ కింకా గుర్తు రాలేదు కదూ... అవును, మరి. ఎన్ని సంవత్సరాల క్రితమో చూసిన వాళ్ళను త్వరగా గుర్తు పట్టడం కష్టం. అప్పుడు లంగా, ఓణీలు వేసేవాళ్ళం. ఇప్పుడు పెద్దదాన్ని అయ్యాను. అందుకే గుర్తు రావడం లేదు కదూ. మీరు మాత్రం అప్పుడెలా ఉన్నారో ఇప్పుడూ అలాగే సన్నగా, రివటలా ఉన్నారు. కాకపోతే తల నెరిసింది, అంతే." ఆమె గలగలా నవ్వింది. ఆమెను గుర్తు పట్టడానికి ప్రయత్నిస్తున్నది మస్తిష్కం—'ఎవరీమె? ఎప్పుడూ చూసిన గుర్తే రావడం లేదు' అని. నా మొహంలో సందేహం పసి కట్టిందేమో "మీరు తొలిగా కాపురాని కొచ్చిన రోజున మిమ్మల్ని చూట్టానికి ముగ్గురు అమ్మా యిలు వచ్చారు—గుర్తుందా మీకు? ఆ అమ్మాయిలను చూసి మీరు సిగ్గుపడ్డారు కూడా. లలితమ్మగారు నవ్వేస్తూ 'అదేమిటి వాళ్ళు నిన్ను చూట్టానికి వస్తే, వాళ్ళని చూస్తూ అలా బిడియపడతావేమ్మా. లోపలికి తీసు కెళ్ళి కూర్చోపెట్టి మాట్లాడమ్మా' అన్నారు. మీరు బిడియంగా నవ్వేస్తూ నన్ను, సావిత్రిని, పంకజాన్ని లోపలికి తీసుకెళ్ళారు!" ఆమె జ్ఞాపకాల తోరణాన్ని ముందు విదిలించింది. చటు క్కున గుర్తు వచ్చింది నాకు. అవును, ఆ రోజు నా కిప్పటికీ గుర్తే. కాపురాని కొచ్చిన కొత్త రోజులవి. ఇంకా బిడియం పూర్తిగా పోని సమయం.

ఆ రోజు గదిలో కూర్చుని ఏదో కుట్టుపని చేసుకుంటుండగా అత్తగారి గొంతు ఖంగుమని పిలిచింది—"అమ్మాయ్, వ్రుణా, ఓ సారి వచ్చి వెళ్ళమ్మా" అంటూ.

చేతిలో పని వదిలేసి హడావిడిగా కిందికి దిగి వచ్చాను. అత్తగారి దగ్గరగా ముగ్గురమ్మాయిలు నిలుచుని ఉన్నారు. వాళ్ళని చూసి తటపటాయిస్తూ ఆగి పోయాను. కొత్త కోడలిని చూడాలని, పరిచయం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఎవరో ఒకరు నన్ను చూట్టానికి వస్తూనే ఉన్నారు. వచ్చిన వాళ్ళకు నన్ను చూపించ డం, నాతో వాళ్ళకి బొట్టు పెట్టించడం, పండు, తాంబూలం ఇచ్చి పంపించడం జరుగుతూనే ఉన్నది.

నన్ను చూట్టానికి ఎవరో వచ్చి ఉంటారనే ఉద్దేశ్యంతోనే వచ్చాను కాని, అక్కడ మరీ చిన్న పిల్లలుగా ఉన్న ఆ ముగ్గుర్నీ చూసి తెల్లబోయాను. 'పీళ్ళా నన్ను చూడటం కోసం వచ్చింది' అనే చిరాకూ కలిగింది నాలో.

"వీళ్ళు మన పొరుగులో ఉంటున్న అమ్మాయిలు. నిన్ను చూట్టానికి వచ్చారు, వీళ్ళని లోపలికి తీసుకెళ్ళి కాస్సేపు కబుర్లు చెప్పి పంపించమ్మా" అన్నారు అత్తగారు.ఆజ్ఞాపిస్తున్నట్లుగా.అయిష్టం గానే వాళ్ళని ఆహ్వానించాను నా గదిలోకి. నా వెనకాలే వచ్చారు ముగ్గురూను. ఒకే వయసులో ఉన్నారు ముగ్గురూ. కాకపోతే రంగులే తేడాగా ఉన్నాయి.

ఓ అమ్మాయి తెల్లగా, దంతపు బొమ్మలా అందంగా ఉన్నది. ఆ అమ్మాయే చనవుగా నాతో మాటలు కలిపింది. మరో అమ్మాయి చామనఛాయతో, నొక్కు నొక్కుల జుత్తుతో ఆకర్షణీయంగానే ఉన్నది. మూడో అమ్మాయి బాగా నలుపుగా ఉన్నా, పెద్ద పెద్ద కళ్ళతో, కళగా ఉన్న మొహంతో ఉంది. వాళ్ళు వాళ్ళ స్కూలు గురించి, తమ చదువుల గురించి, పత్రికలలో వచ్చే కథల గురించి చెప్పారు కాస్సేపు. నాకు వచ్చిన ఆర్టికల్స్ గురించి, కుట్లు గురించి నేను చెప్పు కున్నాను గర్వంగా. కాస్సేపు కూర్చుని వెళతామంటూ లేచారు ముగ్గురూను. 'మీకు ఖాళీగా ఉన్నప్పుడు ఇక్కడకు రండి, కబుర్లు చెప్పుకుందాం' అన్నాను నవ్వుతూ.

"ఓ తప్పకుండా వస్తామంటూ" వెళ్ళిపోయారు ముగ్గురూ ఉత్సాహంగా.

అన్నట్లుగానే ఆదివారాల్లో, ఇతర సెలవుదినాల్లో వాళ్ళు ముగ్గురూ నా దగ్గర కొచ్చి కూర్చునే వారు. వాళ్ళ స్కూల్లో అల్లరి విద్యార్థుల గురించి, ఏ టీచరు ఎంత బాగా చెప్పేది, వాళ్ళకు స్టూడెంట్లు పెట్టిన నిక్‌నేమ్స్ వగైరా విషయాలు ఎన్నో చెప్పి నన్ను నవ్వించే వారు. వాళ్ళతో మాట్లాడుతూ కూర్చుంటే నాకు టైమే తెలిసేది కాదు. అత్తగారి సణుగుళ్ళూ, శ్రీవారి చిటపటలూకూడా నా చెవికి సోకేవి కాదు. అంత హాయిగా గడిచిపోయేది ఆ రోజు.

కబుర్లే కాక వాళ్ళ స్కూలులైబ్రరీ నుంచి తెచ్చిన కథల పుస్తకాలు ఇచ్చేవాళ్ళు.

ఆ పిల్లలు రావడం శ్రీవారి కెందుకో ఇష్టం ఉండేది కాదు. వాళ్ళ గొంతు గుమ్మంలో వినిపిస్తే చాలు, ఆయన మొహం ధుమధుమ లాడేది. "మా దుష్ట చతుష్టయం వస్తున్నదోయ్, ఇక మా మాట వినబడదులే నీకు" అని, వాళ్ళు వెళ్ళిపోయాక 'మీ దుష్ట చతుష్టయం వెళ్ళిపోయిందా? అమ్మయ్య, ఓ గాలివాన వచ్చి వెళ్ళింది' అని వ్యంగ్యంగా ఎత్తి పొడిచేవారు.

"అయినా, నీకూ వాళ్ళకూ స్నేహం ఏమిటి? పెళ్ళయిన దానివి నువ్వు, చదువు కునే పిల్లలు వాళ్ళు. సిగ్గు లేకపోతే సరి" అని చిరాకుని, అయిష్టతను వ్యక్తం చేసేవారు.

వారానికి ఒక్క రోజు సెలవు. ఆ రోజు హాయిగా కబుర్లు చెప్పుకుంటూ కూర్చోకుండా నా ప్రాణానికి యమ భటులులాగా వీళ్ళు— అని కస్సు బుస్సు మనేవారు. ఆయ నెంత బాధపడినా, విసుక్కున్నా మా మధ్య స్నేహం మాత్రం పోలేదు.

ఓ ఆదివారం వాళ్ళూ, నేనూ సినిమా ప్రోగ్రామ్ వేసుకున్నాం. తీరా, నేనూ బయలుదేరబోయేసరికి "నువ్వు వెళ్ళ డానికి వీలు లేదు. అంత వెళ్ళాలని ఉంటే సెకండ్ షోకి నేను తీసుకెళతా గాని, చదువుకునే పిల్లలతో వెళ్ళడానికి వీలు లే" దంటూ మొండి పట్టు పట్టు క్కూర్చున్నా రాయన. ఆయన మాట ధిక్కరించ లేను. వాళ్ళతో వస్తానని చెప్పి వెళ్ళకపోతే వాళ్ళేమను కుంటారో? నా పని ఇరకాటంలో పడింది.

చదువుకునే పిల్లల వెనకాల రౌడీమూక పడుతుందట. తన భార్య అటువంటి రౌడీల దృష్టిలో పడకూడదని ఆయన భావం కాబోలు.

"మీరు చదువుకునే రోజుల్లో ఎంత మంది ఆడపిల్లల్ని ఏడిపించారో" అన్నాను ఉక్రోషంగా.

"నువ్వేమన్నా అనుకో కాని, వాళ్ళతో నువ్వు వెళ్ళడానికి వీల్లేదు" అని ఖండితంగా చెప్పా రాయన.

ఇక లాభం లేదని, సినిమాకు వెళ్ళడమే విరమించుకున్నాను. అందుకోసం ఎన్ని అబద్ధాలు చెప్పవలసి వచ్చిందో వాళ్ళతో అది తలుచుకుంటే సిగ్గు, బాధకూడా కలుగుతాయి.

ఎస్. ఎస్. ఎల్. సి. పాసైన రోజున ముగ్గురూ వచ్చి నాకు స్వీట్సు ఇచ్చారు. ఆ రోజంతా నా దగ్గరే కూర్చున్నారు.

ఆ ముగ్గురూ కాలేజీలో చేరారు. ముగ్గురిదీ ఒకే గ్రూపు. అపర్ణ, సావిత్రి చూట్టాలేను. సావిత్రిని అపర్ణా వాళ్ళ అన్నయ్యకు చేస్తారని అనుకునేవారు. అపర్ణ, సావిత్రి వదినా మరదళ్ళ లాగానే సరసాలాడుకునేవారు.

చదువు మధ్యలోనే పెళ్ళి చేసుకుని చదువుకి ఫుల్‌స్టాప్ పెట్టి అత్తవా రింటికి వెళ్ళిపోయింది పంకజం.

బి. ఎ. లో ఉండగా సావిత్రికి, అపర్ణ అన్నకు పెళ్ళయింది. ఆ నెలలోనే శ్రీవారికి విశాఖపట్నం బదిలీ అయింది. అపర్ణా వాళ్ళని వదిలి వెళ్ళిపోతున్నందుకు నా మనసెంతో దిగులుపడింది. వెళ్ళే రోజున అపర్ణ, సావిత్రికూడా కన్నీళ్ళు పెట్టుకున్నారు.

అప్పటికే ఇద్దరు అబ్బాయిలు నాకు. విశాఖ వెళ్ళాక శ్రీదేవి పుట్టింది. అమ్మాయి సంబరంలో పడి వాళ్ళను మరిచిపోయాను. మొదట్లో కొన్నాళ్ళు మా మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినా, కాలక్రమేణా అవి దూరమై పోయాయి.

చాలా సంవత్సరాలు గడిచిపోయాయి. ఎన్నో మార్పులు వచ్చాయి జీవితంలో.

పెద్దవారు కాలగర్భంలో కలిసిపోయారు. పిల్లలు వ్యక్తులయ్యారు. పెళ్ళి పేరంటం, ఎవరి గూళ్ళు వాళ్ళు నిర్మించుకున్నారు తలో చోట.

ఇప్పుడు నేనూ, ఆయనా ఒంటరిగ మిగిలిపోయాం. సద్దు వాలే ఈ వయసులో తిరిగి పాత జ్ఞాపకాలు నన్ను ఉత్తేజ పరిచాయి. "అప్పటి అపర్ణ్ణా నువ్వు?" ఆనందంతో ఉక్కిరి బిక్కిరౌతూ ఆమె వైపు చూశాను ప్రేమగా.

"జీవితంలో ఇలా కలుసుకుంటామని ఎప్పుడన్నా తలపోశామా? ఎంత చిత్రమైనదీ జీవితం! ఎప్పుడు ఏ అనుభూతి కలుగుతుందో" అంది అపర్ణ.

"ఈ పిన్న మీ పాపా? ఒక్క పాపేనా? ఇలా ఎక్కడికీ ప్రయాణం? మీ వారికేం పని? సావిత్రి బాగుందా? ఆమె కెంత మంది పిల్లలు?" గబగబ అడిగేశాను.

"అబ్బ, అన్ని ప్రశ్నలూ ఒక్కసారేనా?" అల్లరిగా నవ్వింది అపర్ణ.

"ఇది మూడో పాప. ఇదే మా ఆఖరుది. దీనికంటే పెద్ద పిల్లలిద్దరూ మగపిల్లలేను. ఇద్దరూ హైస్కూల్లో చదువుతున్నారు."

"బి. ఎ. వరకే చదువుకున్నావా లేక పైకి చదివావా?" మధ్యలో హఠాత్తుగా అడిగాను.

ఎమ్. ఎ. చదివి, నాగపూర్‌లో ఉద్యోగం చేస్తున్నట్లు, వాళ్ళ ఆయన కూడా ఓ కంపెనీలో మేనేజరని, పెద్దాడపడుచు ఢిల్లీలో ఉందని, ఆమెను చూసి వస్తున్నట్లు చెప్పింది.

'తను ఉద్యోగం చేస్తున్న దన్న మాట. అందుకే ఒంటరిగా ప్రయాణం చేస్తున్నది. చదువుకునే రోజుల్లోనే అనేది అపర్ణ- "నేను పెళ్ళిచేసుకోను, బాగా చదువుకుని మంచి ఉద్యోగం చేస్తూ, దేశసేవ చేస్తాను" అని. చదువు, ఉద్యోగం నిజమయ్యాయి కాని, మరి పెళ్ళి...' ఆ మాటే అంటే నవ్వేస్తూ "పెళ్ళితోనే కదా జీవితానికి పరిపూర్ణత వచ్చేది," అంది.

సావిత్రికి చదువుమీద అంత శ్రద్ధ ఉండేది కాదు. ఎందుకొచ్చిన చదువు, హాయిగా ఇంట్లో కూర్చోక! ఎంత చదివినా ఆడదానికి పెళ్ళి చేసుకోవడం! వంటా వార్పూ తప్పదు కదా! ఆ మాత్రానికి కష్టపడి ఈ డిగ్రీలు తీసుకోక పోతేనేం అనేది.

సావిత్రి బి. ఎ. పూర్తి చేసిందో లేదో? ఆమె కెంత మంది పిల్లలో? ఇప్పుడు వాళ్ళెక్కడ ఉంటున్నారో? అనే ప్రశ్నలు తల ఎత్తాయి నాలో. అవే అడిగాను.

సావిత్రి మాట వింటూనే ఆమె మొహం వాడిపోయిం దొక్కసారిగా. ఆమె మొహంలో గూడు కట్టుకున్న దిగులు చూస్తూ పాపం, సావిత్రి కిప్పుడే నూరేళ్ళూ నిండాయా అనుకున్నాను బాధగా.

"సావిత్రి పోయిందా?" అడిగాను దిగులుగా.

"లేదండీ. అది నిక్షేపంగా ఉంది కాని, ఇక్కడ కాదు. వరంగల్‌లో."

"అదేం!" ఆశ్చర్యపోవడం నా వంతైంది.

"అలా వచ్చాయి పరిస్థితులు. మొదట్నుంచీకూడా అన్నయ్యకు సావిత్రి అంటే ఇష్టం లేదు. ఆ మాట పైకి చెప్పగల ధైర్యం లేక, నాన్నగారి మాట కాదనలేక ఆ పెళ్ళికి తల వంచాడు కాని, కాపురం మాత్రం ఎడమొహం పెడమొహాల తోనే చేశారు. నాన్నగారు పోవడంతోనే వాడికి ధైర్యం వచ్చింది. సావిత్రికి డైవర్స్ ఇచ్చేశాడు."

"సావిత్రి ఒప్పుకుందా మరి. . ."

"ఒప్పుకోక ఏం చేస్తుంది? సావిత్రే కాదు, ఏ ఆడదన్నా సరే, 'నువ్వంటే నాకు అసహ్యం అని, ప్రేమ లేదని, నా ఖర్మ కొద్దీ దాపురించావు' అని సాధిస్తుంటే ఇష్టంలేని కాపరం ఎన్నాళ్ళు చేస్తుంది? చివరకు విధికి తల వంచక తప్పింది కాదు. తనిప్పుడు వరంగల్‌లో జాబ్ చేస్తున్నది. చుట్టం చూపుగాకాక ఫ్రెండ్లీగా కలుసుకుంటాము ఎప్పుడన్నా. వాళ్ళ అమ్మగారు తనకి మళ్ళీ పెళ్ళి చేయడానికి ప్రయత్నించారు కాని అందుకు సావిత్రి ససేమిరా ఒప్పుకోలేదు. ఆడదానికి ఒక పెళ్ళి చాలు. మళ్ళీ పెళ్ళి తలపెట్టి నన్ను అవమానాల పాలు చేయకండి' అన్నది.

"మరి మీ అన్నయ్యా?"

"వాడికేం, హాయిగా మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు-ఎవర్ననుకున్నారు?" అంది అపర్ణ.

"ఊఁ ఎవర్ని చేసుకున్నాడు?" అడిగాను.

"పంకజం తెలుసుగా మీకు? ఆమెను పెళ్ళి చేసుకున్నాడు. . ." హఠాత్తుగా నా మీద ఏదో పడినట్లు ఉలిక్కి పడ్డాను. ఉలికిపాటుని సర్దుకుంటూ ఆత్రతగా అడిగాను: "పంకజాని కిదివరకే పెళ్ళి అయింది కదూ?"

"ఆఁ అయింది. కాని, అతను హార్ట్ ఎటాక్‌తో పోయాడు. పుట్టింట్లోనే ఉంటున్న పంకజాన్ని ఏరి కోరి రిజిస్టర్ మారేజ్ చేసుకున్నా డన్నయ్య. అమ్మకీ పెళ్ళి ఇష్టం లేదు, నిక్షేపం లాంటి సావిత్రిని వదిలేసి నితంతువుని చేసుకోవడం. కాని, అన్నయ్య కెవరు చెప్పగలరు? చెప్పగల నాన్న పోయారు. అమ్మకి చెప్పగల సాహసం లేదు. ఇప్పుడు అన్నయ్యకు ముగ్గురు పిల్లలు." గాఢంగా నిట్టూర్చింది అపర్ణ.

నా హృదయం చేదు మాత్ర తిన్నట్లు బరువెక్కిపోయింది. అపర్ణను చూసిన సంతోషం క్షణంలో మాయమైంది. అసలు కలుసుకోకుండా ఉండవలసింది. నిర్మల తటాకంలా ఉన్న నా మనసు ఛిన్నాభిన్నం అయిపోయింది.

పెళ్ళి చేసుకుని, పిల్లా పాపలతో హాయిగా బతకాలని కలలు కన్న సావిత్రి బతుకు అలా అయిందన్న మాట. చదువుకుని, ఉద్యోగం చేయాలని ఉబలాట పడిన పంకజం, ఓ సారి సౌభాగ్యాన్నించి వంచించబడినా, తిరిగి ఆ జీవితమే లక్ష్యమయి సుఖజీవనం చేస్తున్నది. మానవ జీవితాలు ఎంత విచిత్రమైనవో! మనిషి ఎప్పుడూ విధి చేతిలో కీలుబొమ్మే అనిపించిం దా క్షణంలో, సావిత్రి కథ విన్నాక.

నాగపూర్ వచ్చేవరకూ మా మధ్య జరిగిన సంభాషణ అంత ఎక్కువగేమీ కాదు. నాగపూర్‌లో దిగుతూ అపర్ణ నన్నుకూడా దిగమంటూ పట్టుబట్టింది. కాని, ఎలా దిగను? నేను వస్తానంటూ ఎంతో ఆశగా ఎదురు చూసే శ్రీదేవి, నేను వెళ్ళకపోతే నిరాశతో క్రుంగిపోతుందో ఊహించుకోగలను. శ్రీదేవిని నిరాశ పరచడం ఇష్టంలేదు. అందుకే ఇప్పుడు రాలేనని, ఈ సారి ఎప్పుడన్నా అటు వస్తే నాగపూర్‌లో తప్పకుండా దిగుతానని అపర్ణకు మాట ఇచ్చాను.

నన్ను విడిచి వెళ్ళలేక, వెళ్ళలేక దిగి వెళ్ళిపోయింది అపర్ణ, మనసు నిండా బరువు నింపి.

కళ్ళు మూసుకుని, సీటులో వెనక్కి జారబడి కూర్చున్నాను. కళ్ళు మూసినా సావిత్రి మొహం దీనంగా నిట్ట ఎదుట నిలబడుతూనే ఉన్నది — చూశారా, నా జీవితం ఎలా మారిందో? అనే ప్రశ్నతో.

ఆ ప్రశ్నకు జవాబు చెప్పడం ఎంత కష్టం? 'అదంతా నీ దురదృష్టం' అనుకోవడం తప్పించి ఏమనగలం?

మానవుల మానసిక ఆందోళన గురించి తనకేమీ పట్టనట్లు ట్రెయిన్ వేగంగా ముందుకి పరుగు పెడుతూనే ఉన్నది, తన గమ్యం చేరుకోవడం కోసం. ★

